07-08-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఎప్పుడైతే తండ్రి పట్ల సత్యమైన ప్రీతి ఉంటుందో, అప్పుడే స్మృతి అనే ఎత్తైన నిచ్చెనను ఎక్కగలుగుతారు, స్మృతి యొక్క పరుగు ద్వారానే విజయమాలలోకి వస్తారు"

ప్రశ్న:- ఒక్క తండ్రి పట్ల సత్యమైన ప్రీతి ఉన్నట్లయితే దానికి గుర్తుగా ఏమి కనిపిస్తుంది?

జవాబు:- ఒకవేళ ఒక్క తండ్రి పట్ల సత్యమైన ప్రీతి ఉన్నట్లయితే పాత ప్రపంచం పట్ల, పాత శరీరము పట్ల ప్రేమ సమాప్తమైపోతుంది. జీవిస్తూ మరణించడమే ప్రీతికి గుర్తు. తండ్రిపై తప్ప ఇంకెవ్వరిపైనా ప్రేమ ఉండకూడదు. ఇప్పుడు ఇక ఇంటికి వెళ్ళాలి, ఇది మా అంతిమ జన్మ అని బుద్ధిలో ఉండాలి. తండ్రి అంటారు - పిల్లలూ, మీరు 84 జన్మల ఆటను పూర్తి చేసారు, ఇప్పుడు ఇక అన్నింటినీ మరచి నన్నొక్కడినే స్మృతి చేయండి, అప్పుడు నేను మిమ్మల్ని నాతో పాటు తీసుకువెళ్తాను.

పాట:- ఓ బన్వారీ... (బన్వారీ రే...)

ఓం శాంతి. మధురాతి-మధురమైన, చాలా కాలం దూరమై తర్వాత కలిసిన పిల్లలు - ఇది అసత్యమైన ప్రపంచము అన్న ఈ పాటను విన్నారు. అసత్యమైన ఖండము అని భారత్ గురించి అంటారు. ప్రతి ఒక్కరికీ తమ-తమ జన్మ స్థలము గురించి ఆలోచన ఉంటుంది. ఇప్పుడు పిల్లలు అంటారు, మాకు ఈ అసత్యమైన ఖండముతో ఏ సంబంధమూ లేదు ఎందుకంటే ఇందులోనైతే ఎంతో దుఃఖము ఉంది. ఇప్పుడు అసలు సుఖము యొక్క నామరూపాలే లేవు. అసత్య ఖండపు ఆయువు ఇప్పుడు చాలా కొద్దిగానే ఉంది. ఇది అంతిమ జన్మ, దీనిని అసత్యమైన ఖండము, మృత్యులోకము అని అంటారు. అది అమరలోకము. మృత్యులోకములో మృత్యువు కబళించివేస్తుంది. మళ్ళీ పునర్జన్మలను అసత్యమైన ఖండములోనే తీసుకుంటారు. ఇప్పుడు మనం 84 జన్మలను పూర్తి చేసామని, ఇప్పుడు మనకు ఈ ప్రపంచంతో ఏ సంబంధమూ లేదని పిల్లల తెలుసు. బాబా తీసుకువెళ్ళేందుకే వచ్చారు, కావున ఈ పాత ప్రపంచంతో మనకు ఏ సంబంధమూ లేదు. మీకు తండ్రితో ప్రీతి జోడించబడి ఉంది కావున వారసత్వం కూడా మీకే లభిస్తుంది. ఇకపోతే యాదవులు, కౌరవులది విపరీత బుద్ధి అనగా వారికి తండ్రి గురించి తెలియనే తెలియదు. ఇప్పుడు పిల్లలైన మీకు ఒక్క తండ్రితోనే ప్రీతి బుద్ధి ఉంది. తండ్రి అంటారు, గృహస్థ వ్యవహారములో ఉండండి కానీ తండ్రిని స్మృతి చేయండి. ఇప్పుడు పాత్రధారులందరి పాత్ర పూర్తవుతుంది. అందరి శరీరాలూ దూరమైపోనున్నాయి. అందరినీ తిరిగి ఇంటికి తీసుకువెళ్ళాలి. మనుష్యులు మరణించాలనుకోరు. మీరైతే జీవిస్తూనే మరణించారు. ఈ ప్రపంచంలో ఎవరి పట్ల ప్రేమ లేదు, ఈ శరీరం పట్ల కూడా ప్రేమ లేదు. మనం తండ్రికి పిల్లలము అని, మన 84 జన్మలు ఇప్పుడు పూర్తయ్యాయి అని ఆత్మకు ప్రకాశము లభించింది. ఇప్పుడు ఆట పూర్తయ్యింది. మనమే దేవతలుగా ఉండేవారము, మళ్ళీ మనమే క్షత్రియులుగా, వైశ్యులుగా, శూద్రులుగా అయ్యాము. ఇప్పుడు మనం మళ్ళీ బ్రాహ్మణులుగా అయ్యాము. ఈ చక్రాన్ని పూర్తిగా గుర్తుంచుకోవాలి. ఆత్మ అంటుంది, తప్పకుండా పునర్జన్మలు తీసుకుంటూ, తీసుకుంటూ ఇప్పుడు ఇది అంతిమ జన్మ. తండ్రి తీసుకువెళ్ళేందుకే వచ్చారు. అనేక సార్లు మనం 84 జన్మల చక్రాన్ని చుట్టి వచ్చాము. స్వదర్శన చక్రధారులుగా అయ్యారు కదా. ఈ విధంగా మనం 84 జన్మల చక్రాన్ని చుట్టి వచ్చాము అని అర్థం చేయించడం జరుగుతుంది. భారతవాసులు అందరికీ పూర్తి 84 జన్మలు ఉంటాయి అని అనరు. ఎవరైతే బ్రాహ్మణులుగా అవుతారో వారే అర్థం చేసుకుంటారు. 5000 సంవత్సరాల క్రితం కూడా ఈ విధంగా అర్థం చేయించారు - హే పిల్లలూ, మీకు మీ జన్మల గురించి తెలియదు. 84 లక్షల జన్మల గురించైతే ఎవరూ వర్ణించలేరు కూడా.

ఇప్పుడు మీకు అన్ని ధర్మాల చక్రము గురించి కూడా తెలిసిపోయింది. ఎవరైతే లెక్కలు వేయడంలో చురుకైనవారిగా ఉంటారో, వారు వెంటనే అర్థం చేసుకుంటారు. తప్పకుండా ఫలానా ధర్మమువారు ఇన్ని జన్మలు తీసుకోవాలి అని అర్థం చేసుకుంటారు. మీకు కూడా నిశ్చయము ఉంది - మేము 84 జన్మలను పూర్తి చేసాము, ఇప్పుడు తండ్రి తిరిగి తీసుకువెళ్ళేందుకు వచ్చారు, దాని కొరకే ఈ మహాభారీ యుద్ధము ఉంది. వారందరిదీ వినాశన కాలంలో విపరీత బుద్ధి. వినాశన కాలము కలియుగాంతము మరియు సత్యయుగ ఆది యొక్క సంగమములోనే ఉంటుంది. సత్యయుగ మరియు త్రేతాయుగముల సంగమాన్ని వినాశన కాలము అని అనరు. అక్కడైతే వృద్ధి చెందుతూ ఉంటారు. ఇప్పుడు అందరి వినాశనము జరగనున్నది, దీనిని వినాశన కాలము అని అంటారు. ఇప్పుడిది మీ అంతిమ జన్మ. దీని కన్నా ముందే తండ్రి వచ్చినట్లయితే - ఇది మీ అంతిమ జన్మ అని చెప్పలేరు. ఎప్పుడైతే ఆట పూర్తవుతుందో, అప్పుడే నేను

వస్తాను. తప్పకుండా ఆత్మలమైన మనం 84 జన్మలను తీసుకుంటామని మీకు తెలుసు. 21 కులాలను ఉద్ధరించేవారే కుమారి అని అంటూ ఉంటారు. ఇప్పుడు 21 కులాలు అని వేటినంటారు అనేది వారికి తెలియదు. భారత్ లో కుమారీలకు ఎంతో గౌరవము ఉంది, వారిని పూజిస్తారు. జగదాంబ కూడా కుమారీయే కదా. కుమారీని జగదాంబ అని అంటున్నారంటే మరి దీనికి కూడా అర్థం ఉండాలి కదా. జగదాంబ ఉన్నప్పుడు, మరి జగత్పిత కూడా ఉండాలి కదా. జగత్పితతో పాటు మాత కూడా కావాలి. జగన్మాత అని పిలువబడే మాతలు కూడా ఎందరో ఉన్నారు. వార్తాపత్రికలో కూడా ఇలా వచ్చింది - ఎవరో ఒక మాతను జగన్మాత అని వ్రాసారు. ఇప్పుడు జగత్తు అంటే మొత్తం సృష్టి అంతా. మరి సృష్టి అంతటికీ తల్లి ఒక్కరే ఉంటారా లేక 10-20 మంది ఉంటారా. రచయిత అయిన తండ్రి ఒక్కరే అన్నప్పుడు మరి మాత కూడా ఒక్కరే ఉండాలి కదా. ఇంతమంది మాతలందరూ జగత్తుకు అధిపతులు. జగత్తుకు మాత అయితే ఒకరే కదా - జగదాంబ. ఇప్పుడు పిల్లలైన మీ ప్రీతి ఒక్క శివబాబా పట్ల ఉంది. మీలో కూడా పూర్తి ప్రీతి ఉన్నవారు నంబరువారు పురుషార్థానుసారముగా ఉన్నారు. ప్రేయసికి ఒక్క ప్రియునితో, పిల్లలకు ఒక్క తండ్రితో ప్రీతి ఉండాలి. మిగిలినవారందరి నుండి ప్రీతిని తెంచివేయవలసి ఉంటుంది. నష్టోమోహులుగా అవ్వాలి. పాత ప్రపంచం నుండి మోహాన్ని తొలగించాలి. ఏ విధంగా ఇల్లు పాతబడితే తండ్రి కొత్తదానిని తయారుచేయిస్తారు, ఎప్పుడైతే కొత్తది తయారవుతుందో అప్పుడు అందులోకి వచ్చి పాతదానిని కూల్చి వేస్తారు. తండ్రి అంటారు, నేను మీ కొరకు స్వర్గమనే కొత్త ప్రపంచాన్ని రచిస్తాను. కొత్త ప్రపంచంలో కొత్త ఢిల్లీ ఉంటుంది. ఈ యమునా నదీ తీరమే ఉంటుంది, అక్కడ మీరు రాజ్యం చేస్తారు. భక్తి విస్తారము ఎంతో ఉందని మీకు తెలుసు. జ్ఞానం చాలా కొద్దిగా ఉంది - ఒక్క క్షణ కాలముదే. బీజాన్ని తెలుసుకోవడం ద్వారా మొత్తం వృక్షమంతా వచ్చేస్తుంది. ఇది భిన్న, భిన్న వెరైటీ ధర్మాల వృక్షము, అందులో ముఖ్యమైన పునాది దేవీ-దేవతా ధర్మము. అర్ధకల్పము ఒక్క ధర్మము తప్ప ఇంకే ధర్మమూ ఉండదు. మిగిలిన అర్ధకల్పంలో ఎన్ని ధర్మాల స్థాపన జరుగుతుందో చూడండి! పరమపిత పరమాత్మ బ్రహ్మా ముఖము ద్వారా దేవతా ధర్మాన్ని మరియు క్షత్రియ ధర్మాన్ని స్థాపన చేస్తారు అని అంటారు. అది మీరు చూస్తున్నారు, మీరు బ్రాహ్మణులు. మీలో కూడా కొందరు సూర్యవంశీయులుగా, కొందరు చంద్రవంశీయులుగా అవ్వనున్నారు. ఉన్నతోన్నతమైనది బ్రాహ్మణ ధర్మము. భారతవాసులకు తమ ధర్మము గురించే తెలియదు. రిలీజియన్ ఈజ్ మైట్ (ధర్మమే శక్తి) అని అంటారు. ఇప్పుడు తండ్రి ధర్మ స్థాపన చేస్తారు, మీరు తండ్రికి చెందినవారిగా అవ్వడం ద్వారా తండ్రి నుండి ఎంతటి శక్తిని తీసుకుంటారు. అంటే సర్వశక్తివంతుడైన తండ్రియే పిల్లలను యోగము ద్వారా శక్తివంతులుగా తయారుచేస్తారు. తండ్రి ఎంత గుప్తమైనవారు! వారికి తమ శరీరమే లేదు. సర్వశక్తివంతుడు అని అన్నప్పుడు మరి తప్పకుండా శక్తిని ఇస్తారు కదా. మీ పేరే శివశక్తులు. మీరు శివుని నుండి శక్తిని తీసుకునేవారు. మీరు నరకాన్ని స్వర్గముగా తయారుచేస్తారు. ఈ బలము మీకు లభిస్తుంది. యోగబలముతో మీరు రావణునిపై విజయం పొందుతారు. ఇప్పుడు మీకు సర్వశక్తివంతుడైన తండ్రిపై నంబరువారు పురుషార్థానుసారముగా ప్రీతి ఉంది. విపరీత బుద్ధి కలవారు కూడా ఎందరో ఉన్నారు ఎందుకంటే వారు స్మృతి చేయరు. ఎవరైతే చాలా స్మృతి చేస్తారో, వారికి ఎంతో ప్రీతి ఉంది. ప్రీతి తక్కువగా ఉంది అంటే స్మృతి చేయడం లేదని భావించండి. ఏం చేయాలి... ఘుడియ-ఘుడియా మర్చిపోతున్నాము... అని అంటారు. అరే, ప్రియుడిని మీరు స్మృతి చేయలేరా? ఏ తండ్రి నుండైతే స్వర్గ వారసత్వం లభిస్తుందో, అటువంటి తండ్రిని స్మృతి చేయలేరా? కారణం చెప్పండి? నేను తండ్రిని స్మృతి చేయలేను అని బిడ్డ అంటాడు! అరే, మరి వారసత్వం ఎలా లభిస్తుంది? ఎంతగా తండ్రిని స్మృతి చేస్తారో, అంతగా శక్తి లభిస్తుంది. ఒక వైపు శివబాబాను కూడా స్మృతి చేస్తూ, ఇంకొక వైపు నల్ల ముఖం కూడా చేసుకుంటూ ఉన్నట్లయితే, ఇక రాజ్య భాగ్యము లభించదు. బాబా, మేము మర్చిపోతాము, వాడిపోతాము అని అంటారు. బాబా అంటారు - అరే, మీరు ఈశ్వరుని సంతానముగా అయ్యారు, మీకైతే ఎంతో నషా ఎక్కాలి. ఇటువంటి తండ్రినైతే నిరంతరము స్మృతి చేయాలి. ప్రీతి బుద్ధి కలవారిగా అవ్వాలి. శివబాబాపై ప్రీతి లేకపోతే బ్రహ్మాపై కూడా ఉండదు. అటువంటివారు అందరితో కొట్లాడుతూ-గొడవపడుతూ ఉంటారు. యోగమే లేకపోతే వారసత్వాన్ని ఎలా తీసుకోగలరు? ఈశ్వరీయ బుల్-బుల్ గా అవ్వలేరు. బుల్-బుల్ గా అవ్వాలి కదా. బాబా వద్ద ఈశ్వరీయ బుల్-బుల్ లు ఉన్నారు, మైనాలు కూడా ఉన్నారు, చిలుకలు కూడా ఉన్నారు, కొందరు కాకులు కూడా ఉన్నారు. వారు అందరితోనూ కొట్లాడుతూ-గొడవపడుతూ ఉంటారు. కొందరు పావురాలుగా కూడా ఉన్నారు, వారు శబ్దం చేయలేరు. తోటలో రకరకాల పుష్పాలు ఉంటాయి. ప్రతి ఒక్కరూ తమను తాము ప్రశ్నించుకోవాలి - నేను ఎటువంటి పుష్పాన్ని? గులాబీ పుష్పాన్నా లేక ఆత్మిక గులాబీ పుష్పాన్నా? నేను మమ్మా, బాబా వలె సేవ చేస్తున్నానా? నేను శ్రీ నారాయణుడిని లేక శ్రీ లక్ష్మిని వరించగలనా? నేను ఎంతగా తండ్రిని స్మృతి చేస్తున్నాను? ఎంత సేవను చేస్తున్నాను? అని స్వయాన్ని ఈ విధంగా ప్రశ్నించుకోవాలి. తండ్రి నుండైతే తప్పకుండా వారసత్వం లభిస్తుంది. నిరాకార పరమపిత పరమాత్మ భారత్ లోకి వచ్చారు, వారు తప్పకుండా భారత్ ను స్వర్గముగా తయారుచేసి ఉంటారు. శివబాబా తప్పకుండా వచ్చారు, అప్పుడే సత్యయుగాన్ని తయారుచేస్తారు కదా! శివుని

జయంతిని జరుపుకుంటారు. ఇది శివుని జన్మ స్థలము కూడా, అలాగే శ్రీకృష్ణుని జన్మ స్థలము కూడా. కృష్ణుని జయంతిని ఎంతో వైభవంగా జరుపుతారు. ఇప్పుడైతే శివజయంతికి సెలవు కూడా ఇవ్వడం లేదు. ఇది అంధకారమయమైన నగరము కదా. ఇక్కడ ఉన్నది ప్రజలపై ప్రజల రాజ్యము. నిజానికి రాజు, రాణుల రాజ్యము ఉండాలి. డ్రామానుసారముగా అది లేనే లేదు.

భారత్ పవిత్ర రాజ్య స్థానముగా అవుతుందని మీకు తెలుసు, కావున వారిని కూడా మేల్కొలపాలి. మళ్ళీ దైవీ రాజ్య స్థానము స్థాపన అవుతుంది. ఇప్పుడు ఇది ఆసురీ రాజ్య స్థానముగా అయ్యింది. మొదట భారతవాసులు పవిత్రముగా ఉండేవారు, ఇప్పుడు అపవిత్రులుగా అయ్యారు, అందుకే మనుష్యులు వారిని పూజిస్తూ ఉంటారు. ఇప్పుడైతే రాజ్య స్థానమే లేదు. భారత్ 5,000 సంవత్సరాల క్రితం దైవీ రాజ్య స్థానముగా ఉండేది, ఇప్పుడు అలా లేదు అని మీరు వ్యాసాలు వ్రాయవచ్చు, వార్తాపత్రికల్లో కూడా వేయవచ్చు. మీరు ఈశ్వరీయ సోదరీ-సోదరులు. మీరు చాలా కొద్దిమందే ఉన్నారు. రాముడూ వెళ్ళిపోయాడు, రావణుడూ వెళ్ళిపోయాడు... అని అంటూ ఉంటారు కూడా. ఇప్పుడు ఇంకా చాలా కొద్ది సమయం మాత్రమే ఉంది అని అర్థం చేసుకోవాలి. తండ్రి నుండి వారసత్వాన్ని అయితే తీసుకుంటూ ఉండాలి. దానితో పాటు భవిష్యత్తు గురించి కూడా ఆలోచించండి. ఈ వ్యాపారాన్ని చేయండి, శరీర నిర్వహణను కూడా చేయాలి. ఇది భవిష్యత్తు కొరకు. ఇందులో శ్రమ ఏమీ లేదు, ఇది పూర్తిగా సహజమైనది. క్షణములో జీవన్ముక్తి 21 జన్మల కొరకు లభిస్తుంది. తండ్రిని మరియు చక్రాన్ని స్మృతి చేయాలి. తండ్రిని స్మృతి చేయడం ద్వారానే పావనులుగా అవుతారు. అక్కడకు పతితులు ఎవ్వరూ వెళ్ళలేరు. ఎన్నో శిక్షలను అనుభవించవలసి ఉంటుంది. వినాశన కాలము ఇప్పుడే ఉంది. యాదవులు మరియు కౌరవులది విపరీత బుద్ధి. పాండవులకు ప్రీతి బుద్ధి ఉండేది, వారే విజయాన్ని పొందారు. ఇప్పుడు ఇది ఆ సమయమే. తండ్రి అర్థం చేయిస్తారు - కేవలం ఇది మాత్రమే గుర్తుంచుకోండి, ఇప్పుడు ఇక తిరిగి వెళ్ళాలి. ఇంకా కొద్ది సమయం మాత్రమే ఉంది, నాటకం పూర్తవుతుంది. గృహస్థ వ్యవహారములో ఉంటూ కేవలం తండ్రిని స్మృతి చేయాలి. స్మృతి యొక్క నిచ్చెన చాలా ఎత్తుగా ఉంది. రుద్రమాల తయారవ్వనున్నది, ఆ తర్వాత కానుక లభిస్తుంది. రాజ్య భాగ్యాన్ని పొందాలి, దీని కొరకు విచార సాగర మంథనమును చేయాలి. ఇది బుద్ధి యోగ యాత్ర. తండ్రి వద్దకు పరుగు తీయాలి. మిమ్మల్ని మీరు చూసుకోవాలి - నేను రోజంతటిలో తండ్రిని ఎంత స్మృతి చేసాను, ఎంతమందిని ముళ్ళ నుండి పుష్పాలుగా తయారుచేసాను. ప్రజలను తయారుచేసుకోకపోతే ఎవరిపై రాజ్యం చేస్తారు. అందుకే మొదట 8 మంది ముఖ్యులుగా అవుతారు, ఆ తర్వాత 108 మంది, ఆ తర్వాత 16,108 మంది అవుతారు. ఇది తప్పకుండా జరుగుతుంది, వృద్ధి తప్పకుండా జరుగుతుంది అని వివేకం కూడా చెప్తుంది. రాజధాని వృద్ధి చెందుతూ ఉంటుంది. ఇప్పుడు కూడా లెక్కలేనంతమంది లక్షలలో వస్తారు. ఇప్పుడు మనం ఇంటికి వెళ్ళాలి అని బుద్ధిలో ఇది పక్కాగా గుర్తుంచుకోండి. ఈ పాత ప్రపంచంలో దుఃఖం ఎంతగానో ఉంది. కేవలం ఒక్క తండ్రిని స్మృతి చేస్తూ ఉండండి. ఇది చాలా సుదీర్ఘమైన యాత్ర. చివరిలో వచ్చేవారు అంతటి ఉన్నత పదవిని పొందలేరు. ఎంతగా కష్టపడవలసి ఉంటుంది! కర్మభోగం ఎంతగా ఉంటుంది! మరి చివరిలో వచ్చేవారు వికర్మలు వినాశనమయ్యేలా అంతగా ఎలా కష్టపడగలరు? జనకుడు కూడా త్రేతాయుగములోకి వెళ్ళిపోయారు, సూర్యవంశీ రాజుగా అవ్వలేకపోయారు. అతను రాజుగా ఉండేవారు, సరెండర్ కూడా అయ్యారు, కానీ టూ లేట్ గా (చాలా ఆలస్యంగా) వచ్చారు కావున చంద్రవంశములోకి వెళ్ళిపోయారు. ఈ విషయాలను బ్రాహ్మణులే అర్థం చేసుకోగలరు, శూద్రులు అర్థం చేసుకోలేరు. అయితే, ఎంతోమందికి పవిత్రత మంచిగా అనిపిస్తుంది, కానీ పవిత్రంగా ఉండి చూపించాలి కదా. సన్యాసుల అనుచరులు అని పిలువబడతారు కానీ వారు స్వయం పవిత్రులుగా అవ్వకపోతే మరి అనుచరులు ఎలా అవుతారు? అది కూడా అసత్యమే అయినట్లు కదా. ఏ సత్సంగములోనూ లక్ష్యము-ఉద్దేశ్యము ఉండదు. లెక్కలేనన్ని సత్సంగాలు ఎన్ని ఉన్నాయి. ఈ విధంగా తండ్రియే వచ్చి మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేస్తారు. మీరు ఒక్క శివబాబా స్మృతి ద్వారా విశ్వాధిపతులుగా అవుతారు. తండ్రిని స్మృతియే చేయకపోతే వారసత్వం ఎలా లభిస్తుంది? పురుషార్థము చేసి నిరంతరం స్మృతి చేయడం మీ పని. నిరంతరం స్మృతి ఉండాలి - ఆ అవస్థ అంతిమంలో ఉంటుంది, ఇప్పుడు లేదు. చివరిలో 8 మందే విజయం పొందుతారు, స్మృతి చేస్తూ-చేస్తూ వారు అందరికన్నా ముందు వెళ్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఇది వినాశన కాల సమయము, అందుకే దేహధారుల నుండి ప్రీతిని తొలగించి ఒక్క తండ్రిపై సత్యమైన ప్రీతిని

ఉంచాలి. ఈ పాత ఇంటి నుండి మోహాన్ని తొలగించివేయాలి.

2. జ్ఞాన బుల్-బుల్ గా అయి తమ సమానముగా, ముళ్ళ నుండి పుష్పాలుగా తయారుచేసే సేవను చేయాలి. స్మృతి యొక్క పరుగు తీయాలి.

వరదానము:- సర్వ యోగ్యతల ద్వారా స్వయాన్ని విలువైనవారిగా తయారుచేసుకునే చింతలేని చక్రవర్తి భవ

స్వయంగా తండ్రి పిల్లలకు ఆఫర్ చేస్తున్నారు - పిల్లలూ, యోగ్యులైన కుడి భుజాలుగా అవ్వండి, యోగ్య సేవాధారులుగా అవ్వండి. ఎవరైతే యోగ్యులుగా ఉంటారో, వారు చింతలేని చక్రవర్తులుగా ఉంటారు. స్థూల యోగ్యత అయినా లేక జ్ఞానపు యోగ్యత అయినా, అది మనుష్యులను విలువైనవారిగా చేస్తుంది. యోగ్యత లేకపోతే విలువ ఉండదు. ఆత్మిక సేవ యొక్క యోగ్యత అన్నింటికన్నా పెద్దది. ఇటువంటి యోగ్య ఆత్మను ఏ విషయము ఆపలేదు. యోగ్యులుగా అవ్వటము అంటే నాకైతే ఒక్క బాబానే, అంతే, వేరే ఏ విషయములోను బుద్ధి ఉండకూడదు.

స్లోగన్:- ఏకరస స్థితిని అనుభవము చెయ్యాలంటే ఒక్క తండ్రి ద్వారా సర్వ రసాల అనుభూతిని చెయ్యండి.